# బీఆర్ఎస్‌తోనే అందరికీ సంక్షేమం

- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు
- గువ్వల గెలుపుతోనే మరింత అభివృద్ధి

అచ్చంపేట టౌన్/బల్మూరు/ అమ్రాబాద్, నవంబర్ 21: తెలంగాణలో అన్నివర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని గులాబీ శ్రేణులు పేర్కొన్నాయి. మంగళవారం నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు చూపి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అచ్చంపేట పట్టణంలో 2వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను పలుకరించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు. వార్డులో గత ప్రభుత్వ హయాంలో మురికి నీరు రోడ్డుపైనే పారేదని, దానితో దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మురికి కాలువల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలతో ప్రజలు చీకట్లలో గడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల కరెంట్ తో పాటు నీటి కష్టాల నుంచి విముక్తి కలిగిందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకం అందిందని వివరించారు. మహిళలకు, దివ్యాంగులకు, వ్యాపారస్తులకు అన్నిరంగాల వారికి హక్కున చేసుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని వివరించారు. అభివృద్ధి చేసే నాయకుడికి మన ఓటు వేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మలా బాలరాజు,లింగం, రాజు, రమేశ్, వార్డు సభ్యులు, ఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అచ్చంపేట 2వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

### గువ్వల గెలుపు ఖాయం

అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు గెలుపు ఖాయమని బల్మూరు మండల నాయకులు గోపాల్‌నాయక్, వెంకటయ్య, చుక్కరెడ్డి, కరుణాకర్‌రావు, రాజేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంనాగర్‌కాలనీ, కొండనాగుల, జినుకుంట, మహదేవుపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నమునా బ్యాలేట్‌తో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాత్రి సమయంలో గోదల్‌లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీరాంనాయక్, పద్మ, రేవతి, సహదేవు, శివశంకర్, కృష్ణయ్య, ఎంపీటీసీలు ఆంజనేయులు, సురేందర్, నాయకులు శివశంకర్, గోపాల్, బాలాజీ, రవి, బిచ్చనాయక్, కిషన్, బాలస్వామి తదితరులుఉన్నారు.

### అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం పదర మండలంలోని పదర, వంకేశ్వరం, గానేగపెంటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



అమ్రాబాద్ పదరలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బల్మూరు మండలం రాంనాగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న సర్పంచ్, నాయకులు

## ఉమా మహేశ్వరంలో కార్తీక శోభ



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అచ్చంపేటరూరల్, నవంబర్21: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీశైల ఉత్తరద్వారం ఉమా మహేశ్వర క్షేత్రం కార్తీక శోభను సంతరించుకుంది. తొలి సోమవారం తెల్లవారు జామున పసుపు కుంకుమలతో సారె సమర్పించి కార్తీక దీపాలు వెలింగించారు. సామూహిక అభిషేకాలు, గర్భాలయాభిషేకాలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనలు అభిషేకాలు చేశారు.

## పోలింగ్ నిర్వహణకు చర్యలు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ చెప్పా రు. మంగళవారం హైదరాబాద్ నుంచి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు పాల్గొన్నారు.

# కార్తీకమాసం.. భక్తజన శోభితం

శ్రీశైలం, నవంబర్ 21: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ పరివార దేవుళ్లకు వార పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైవున్న కుమారస్వామికి మంగళవారం ఉదయం షోడషోపచార పూజాది క్రతువులు చేశారు. సాయంకాలం క్షేత్రపాలకుడైన బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాలంలో అభిషేకార్చనలు జరిపించారు. ఆరుబయట ఆలయంలో భక్తులకు దర్శనమిచ్చే స్వామికి ఉదక స్నానం చేయించి విశేష పుష్పార్చన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం సంధ్యా సమయంలో నందిమండపం వద్ద కొలువైన శనగలబసవన్నకు ప్రత్యేక క్రతువులు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో బాసిల్లాలని అర్చకపండితులు మహా సంకల్పాన్ని పఠించి పంచామృతాలు ఫలోదకాలతో పాటు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం చేశారు. అనంతరం నందీశ్వరునిపై స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అధిష్టించి అష్టోత్తరశతనామ పూజలు జరిపి నూతన వస్త్రాన్ని సమర్పించి నానబెట్టిన శనగలు నైవేద్యంగా సమర్పించారు. అదే విధంగా క్షేత్రపాలకుడు బయలు వీరభద్రస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు.



స్వామిఅమ్మవార్ల దర్శనానికి వెళ్తున్న భక్తులు

### కార్తీకమాసం.. భక్తజన శోభితం

కార్తీకమాస తొలిసోమవారం రాత్రి వరకు క్షేత్రానికి చేరుకున్న యాత్రికులతో పుర వీధులు కిటకిటలాడాయి. వరుస సెలవుదినాలతోపాటు సోమవారంనాడు కూడా గర్భాలయ స్పర్శ దర్శనాలు లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజాము నుండే క్యూలైన్లలో అధిక సంఖ్యలో భక్తులు వేచి ఉండి స్వామివారి స్పర్శ దర్శనం చేసుకున్నారు. అదే విధంగా పలు ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొని స్వామిఅమ్మవార్ల దర్శనాలు చేసుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

## గువ్వల గెలుపు అభివృద్ధికి మలుపు



ఉమ్మాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అంజి

వంగూరు, నవంబర్ 21: విప్ గువ్వల బాలరాజు గెలుపు అచ్చంపేట అభివృద్ధికి మలుపని సర్పంచ్ అంజీ అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే ధ్యేయంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. మంగళవారం మండలంలోని ఉమ్మాపూర్‌లో సర్పంచ్ అంజీ ఆధ్వర్యంలో విప్ గువ్వలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేస్తే వచ్చే లాభాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు ఎనుకటి కష్టాలు తప్పవన్నారు. 24 గంటల కరెంటుతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కారు గుర్తుకు ఓటేసి కష్టాలు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కృష్ణయ్యతో పాటు గ్రామ నేతలు పాల్గోన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

బల్మూరు,నవంబర్21: అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బుధవారం మండలంలోని జినుకుంట, పోల్లెపల్లి, మహదేవుపూర్, చెన్నారం, గట్టుతుమ్మెన్, మంగళకుంటపల్లి, తుమ్మెన్‌పేట, కోత్తపల్లి, కొండారెడ్డిపల్లి, పోలిశెట్టిపల్లిలో ప్రచారం చేయనున్నారని ఎంపీపీ అరుణ, విండోచైర్మన్ నర్సయ్య మంగళవారం తెలిపారు.

## పార్టీలకతీతంగా ఆదరణ



ధారారంలో ప్రచారం చేస్తున్న మాజీ జెడ్పీటీసీ తిరుపతయ్య

లింగాల, నవంబర్ 21: బీఆర్ఎస్‌తోనే పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ధారారం గ్రామంలో ఇంటింటికి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలను వివరిస్తూ ముందుకుసాగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందాయన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటి పథకాల గురించి ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు కోరారు.గ్రామాలకు అభివృద్ధి పథంలో నడిపిన అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు కారు గుర్తుకు ఓటు వేసి అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య,సర్పంచ్ కవిత,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన పాఠశాల విద్యార్థులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 21: పట్టణానికి చెందిన ఎస్ వీఆర్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్యాకెట్ మనీని పొదుపుచేసి మంచి పనికి ఉపయోగించి, మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని బస్టాండ్ ,ప్రధాన రహదారిపై బిక్షాటన చేసి అభాగ్యులకు తమ వంతుగా దుప్పట్లను వితరణ చేశారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ తవిటి వరలక్ష్మి, ప్రిన్సిపాల్ పిట్టల వరలక్ష్మి, ఉపాధ్యాయులు షరీన్, రేణయ్య, ఆంజనేయులు, రామస్వామి, జరీనా, సురేందర్, సునీత, సాయి సుధ, అంజలి, సమీరా, సమీనా, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా వీరిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మెచ్చుకున్నారు.



అభాగ్యులకు దుప్పట్లు అందజేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు